# యజమానులు కాదు సేవకులు



గాలి ఉదయ కుమార్

## All rights reserved

Reproduction of material in this information product for commercial purposes is prohibited.
Reproduction and dissemination of material for non-commercial purposes are authorized with prior written permission from the copyright holders provided the source is fully acknowledged. Applications for such permission should be addressed to the Consumer Education Society by mailing to
consumereducationsociety@gmail.com

తెలుగు పుస్తకాలను

ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొనేందుకు

www.vikasadhatri.org

Author : Udaya Kumar Gali
Editor : Aruna. K
Design : Venkata Dheeraj.G
Photography : Venkata Dheeraj.G
Production : Vikasa Dhatri
Publishers :Consumer Education Society

## About Consumer Education Society

Consumer Education Society (CES) is a voluntary organization dedicated to the protection and promotion of consumers' interests. Consumer Education Society was registered as a society under the Andhra Pradesh (Telangana areas) Public Societies Registration Act, 1350 Fasli (Act of 1350 F) on 26 December 1994 with registration number 6461/94.

General objectives:

- To support, strengthen and expand consumer movement
- To ensure that consumers are effectively represented in policy-making bodies
- To build and strengthen consumer alliances at national and regional levels
- To advocate consumer interests at regional and national levels
- To encourage the emergence and development of consumer groups

## Activities of the organization:

CES's activities aim to expand and strengthen the capabilities of consumers and civil society groups to carry out effective Consumer Education Programmes addressing current and emerging consumer issues and concerns benefiting those most in need.

- CES is conducting capability enhancing consumer education and training programs for Civil Society Organizations, activists and students.

- CES involved in implementing 'Environmental Education in Schools Programme' in Khammam district since 2001-2002. The programme involves training school teachers and monitoring Environmental Education activities in schools.

- CES is promoting research, publication and dissemination of consumer education resources, including the translation of the material in indigenous languages. CES has published 'Consumer Guide' in 1994 and 'Weights and Measures in Consumer Protection' in 1998. CES has maintained regular weekly columns in Andhra Prabha, Andhra

Bhoomi, Andhra Jyoti, Udayam and other newspapers and magazines on consumer rights and has more than 1000 articles to its credit.

- Developing and promoting an advocacy package towards the integration of consumer education in the school curricula, adult education programs and in the agenda of the civil society.

- Fostering networking and cooperation with agencies, organizations and individuals involved in consumer education and training.

CES is organizing training programmes for elected representatives of Gram Panchayats, Panchayat Secretaries and representatives of Civil Society Organizations on 'The Andhra Pradesh Panchayat Raj Act' and implementation of Citizen Charters to strengthen Panchayati Raj Institutions as institutions of local self-governance so as to achieve better services for the citizens.

యజమానులు కాదు -సేవకులు




కన్స్యూమర్ ఎడ్యుకేషన్ సొసైటీ

## మా మాట

**యజమానులు కాదు -సేవకులు**



వినియోగదారుల విద్య ప్రధాన లక్ష్యంగా కమ్యూనికేషన్ మెటీరియల్, ట్రైనింగ్ మాన్యువల్స్ తయారీ, వివిధ వర్గాల ప్రజలకు శిక్షణ తదితర కార్యక్రమాలను చేపడుతున్న కన్స్యూమర్ ఎడ్యుకేషన్ సొసైటీ 'కన్స్యూమర్ ఎడ్యుకేషన్ సిరీస్'లో భాగంగా వెలువరిస్తున్న ఇ-బుక్ ఇది. వినియోగదారుల విద్య లక్ష్యంగా పాఠశాలల్లో 'కన్స్యూమర్ క్లబ్'లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులకు ఉపయోగపడే విధంగా ఈ పుస్తకాన్ని రూపొందించాం.

--- గాలి ఉదయ కుమార్

# వినియోగదారుల హక్కులు

## ప్రాథమిక హక్కులు:

మానవ మనుగడకు ముఖ్యావసరాలైన వస్తువులు, సేవలను పొందే హక్కు. అంటే ఆహారం, నివాసం, ఆరోగ్యం, విద్య, పారిశుద్ధ్యం పొందే హక్కు ఇది.

## రక్షణ:

ఆరోగ్యానికీ, సంపత్తికి హాని కలిగించే వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు.

## సమాచారం:

నిజాయితీ లేని తప్పుదారి పట్టించే ప్రకటనలు, లేబుల్స్ నుంచి రక్షణ పొందేందుకు వాస్తవ సమాచారం పొందే హక్కు.

## ఎంపిక:

సంతృప్తికరమైన నాణ్యత, భద్రత కల వస్తువులు, సేవలను ఎంపిక చేసుకొనే హక్కు.

## ప్రాతినిధ్యం:

ప్రభుత్వ విధానాల నిర్ణయాల, అమలులో వినియోగదారుల శ్రేయస్సుకై ప్రాతినిధ్యం వహించే హక్కు.

## నివృత్తి:

నాణ్యత లేని వస్తువులు, అసంతృప్తికరమైన సేవల నుంచి నష్ట పరిహారం పొందే హక్కు.

## వినియోగదారుల విద్య:

వివేకవంతుడైన వినియోగదారునిగా రూపొందేందుకు కావలసిన విజ్ఞానం, నేర్పరితనం పొందే హక్కు.

## ఆరోగ్యకరమైన పర్యావరణం:

ఆరోగ్యానికి ఏ హాని కలిగించని పర్యావరణంలో నివసించే, పనిచేసే హక్కు.

ఈ హక్కులలో ఆరింటిని వినియోగదారుల రక్షణ చట్టం 1986లో పొందుపరిచారు.

# వినియోగ విద్య కావాలి!

బియ్యే, బికాం వంటి డిగ్రీలు చేతబట్టుకొని విశ్వ విద్యాలయాల నుంచి బయట ప్రపంచం లోకి అడుగు పెడుతున్న పట్టభద్రు లెందరు తమ జీవితం సాఫీగా వెళ్లబుచ్చేందుకు అత్యావశ్యకమైన విషయాలను తమ చదువు ద్వారా తెలుసుకొన్నారని ప్రశ్నిస్తే, జవాబు నిరాశాజనకమే అవుతుంది.

రేషన్ కార్డు పొందటం ఎలా? జాతీయ బ్యాంకులు, పోస్టాఫీసులు ఏయే సేవలను అందిస్తున్నాయి? రైల్వే, ఆర్టీసీలలో ఏయే సౌకర్యాలు ఉన్నాయి? టెలిగ్రాం ఫాం, బ్యాంక్ ఫాం, చలానాలను పూర్తి చేయటం ఎలా? ఏదైనా వస్తువు కొనేముందు, కొన్న తర్వాత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? - వంటి అతి సామాన్య విషయాలు సైతం లక్షలాది పట్టభద్రులకు తెలియవన్నది నగ్న సత్యం.

అందుకే -

"బాబూ! బస్సు మా ఊరు పోతుందా?" అని అక్షర జ్ఞానం లేని వాళ్లు బస్‌స్టాండ్‌లలో కనిపించిన వాళ్లనందరినీ అడిగినట్లు మన డిగ్రీ హోల్డర్లు ఉద్యోగాన్వేషణలో బ్యాంకుల్లో డి.డి.లు తీసుకొంటూ "ఫామ్ లో ఇక్కడేం రాయాలి సార్! ఎక్కడ సంతకం పెట్టాలి సార్?" అంటూ ఒకటే కంగారుతో సతమతమయి పోతూ ఉంటారు. ఒక్క బ్యాంకుల్లోనే కాదు- ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల సేవలను పొందే ప్రతి చోటా వీరి పరిస్థితి ఇదే!

విద్య మనో గవాక్షాల్ని తెరవాలి.
విద్యతో ఆలోచనల పరిధి విస్తృతమవ్వాలి.
విద్య విజ్ఞానాన్ని ఇవ్వాలి. వివేకాన్నివ్వాలి.
మానవత్వపు గంధం పరిమళిస్తూ మనిషి మనిషిగా బ్రతికేందుకు విద్య చేయూత నివ్వాలి.

కాని -
నేడు జరుగుతున్నదేమిటి?
పాతిక సంవత్సరాల పాటు చదువు పేరిట కాలహరణం చేయటం!
ఐన్‌స్టీన్‌నీ, ఐజక్ న్యూటన్‌నీ, షేక్స్పియర్‌నీ, అంక గణితాన్నీ, త్రికోణమితినీ, సంధి సమాసాల్నీ కలేసి బట్టీ పట్టి పరీక్షల్లో గట్టెక్కేయటం! ఆపైన ఎవరైనా దయ తలిచి ఉద్యోగం ఇస్తే సరే సరి. లేదంటే ఈ చదువు నిజంగా ఎందుకు పనికి వస్తుంది? మన జీవన విధానాన్ని ఏ విధంగా ప్రభావితం చేయగలుగుతుంది?
పాఠశాలలు, కళాశాలల్లో మనం చదివిన దానికీ, బయట మన జీవన విధానానికీ ఏ సంబంధమూ ఉండటం లేదు. ఈ చదువు మనల్ని అక్షరాస్యుల్ని చేస్తున్నదే తప్ప వివేకాన్ని ఇవ్వటం లేదు. ఏవో కొన్ని వృత్తి విద్యల్ని మినహాయిస్తే, ఇతరత్రా చదివిన చదువు మన జీవన విధానంలో ప్రతిఫలించలేక పరాజయాల్ని చవి చూస్తోంది.

అందుకే -

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులు సైతం సిగరెట్లు కాల్చీ, ఆల్కహాలు మత్తులో మునిగి అనారోగ్యం పాలవుతారు. అమాయకులైన ప్రజలు పోలీస్ స్టేషన్లలో చిత్రహింసల పాలవుతున్నా లాయర్లు తమకు పట్టనట్లు మిన్నకుండిపోతారు. ఇంజనీర్లు పారిశ్రామికవేత్తలై పర్యావరణాన్ని మానవ మనుగడకే ముప్పు తెచ్చే కాలుష్యంతో నాశనం చేసేందుకు ఏమాత్రం వెనుకాడరు.
డాక్టరేట్లు పొందిన మహామహ మేధావులు సైతం సామాన్య మానవుడొకడున్నాడనే విషయమే మరిచిపోతారు.

ఈ పరిస్థితిని కొంతవరకైనా మార్చే శక్తి 'వినియోగదారుల విద్య'కు ఉంది. మనం పుట్టిన నేల, పీలుస్తున్న గాలీ, తాగే నీళ్లూ, జీవనానికి కావలసిన వస్తు సేవల గూర్చిన అవగాహనను కలిగించి, మన బాధ్యతలను మనకు గుర్తు చేసే 'వినియోగదారుల విద్య'ను నేటి తరానికి అందించాలి. వస్తు వినిమయ సంస్కృతిలో కొట్టుకుపోతున్న నేటి తరానికి పర్యావరణానికి హానికరం కాని వినియోగ విధానాలను నేర్పాలి.

రేపటి తరం కోసం భూమిని నివాసయోగ్యంగా మిగల్చవలసిన అవసరాన్ని తెలియజేయాలి.

# మనం బానిసలం!

మనం బానిసలం!

మనం ప్రశ్నించం!

ఇలాగే ఎందుకు జరుగుతోంది?

ఇలా ఎందుకు జరగాలి? మరోలా ఎందుకు జరగకూడదని వేరెవరినీ మనం ప్రశ్నించం. కనీసం మనను మనమైనా ప్రశ్నించుకోం.
చుట్టూ సవాలక్ష సమస్యలు మన నెత్తికెక్కి స్వారీ చేస్తున్నా మౌనంగా భరిస్తాం. ఎందుకు? ఇలా ఎందుకు జరుగుతోంది? మా మౌలిక హక్కుల్ని సైతం కాలరాసే హక్కు వీరి కెవరిచ్చారని తల ఎత్తి అడగం.
మనం మంచి వాళ్లమని సమర్థించుకొంటాం. అందమైన ఆత్మ వంచనతో కర్మ సిద్ధాంతాలు వల్లిస్తూ మన చేతకానితనాన్ని చక్కగా కప్పిపుచ్చుకొంటాం. అక్షరాస్యుల, నిరక్షరాస్యుల భేదం ఈ విషయంలో ఏమాత్రం లేదు. మన హక్కుల్ని సాధించుకోవటం, మన బాధ్యతల్ని నెరవేర్చటం, మనుషుల్లా మనం బ్రతకటం మనకీ చదువులు నేర్పలేదు. పీజీలు చేసినా, పీహెచ్డీలు చేసినా మన సంపాదనేమిటో తప్ప మరేమీ మనం పట్టించుకోం. మహా అయితే డిఏలూ, ఇంక్రిమెంట్లూ, జీతాల పెరుగుదలల కోసం ధర్నాలు, సమ్మెలూ చేస్తాం తప్ప సమాజాన్ని అతలాకుతలం చేస్తున్న సమష్టి సమస్యల పరిష్కార సాధనకు నడుం కట్టం.

# యజమానులు కాదు -సేవకులు

ఎపుడో హఠాత్తుగా మనకు ఆవేశం వచ్చి రాష్ట్ర వ్యాప్తంగా కుల పోరాటాలో, మతోన్మాద యుద్ధాలో సృష్టిస్తాం. బానిసల్ని అణిచి వుంచేవారికి మరింత శక్తినిస్తాం.

బస్సుల్లో, రైళ్లలో టిక్కెట్టు కొని లోపల కుక్కుకు చస్తూ, వాడి భుజం తగిలిందనీ, వీడు కాలు తొక్కాడనీ, వాడి చిటికెన వేలు రాసుకొందనీ, ఒకళ్లపై ఒకళ్లం విరుచుకు పడతాం. పాతికేళ్ల చదువు నేర్పిన జ్ఞానంతో ఇంగ్లీషులో తిట్టుకొంటాం. అంతే తప్ప ఇవెందుకింతలా కిటకిటలాడాలి? ప్రయాణికుల కనీస సౌకర్యాల విషయంలో యాజమాన్యం ఎందుకు నిర్లక్ష్యం చూపుతోందనే మూల సమస్యను గుర్తించం.

వీధుల పక్క చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్గంధం దశదిశలా వ్యాపిస్తుంటే, పక్కనే పోతూ కంపు సోకకుండా ముక్కు మూసుకుపోతామో తప్ప, వీధుల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించవలసిన బాధ్యత ఒకానొక ప్రభుత్వ శాఖకుందని గుర్తించం. గుర్తించినా మనకెందుకులే గొడవని ముక్కు మూసుకొనే సాగిపోతాం.

ఎగుడు దిగుడు గుంటల రోడ్ల పైన ఎప్పటెప్పటి మురికి నీరో నిల్వ ఉంటే రెండు చేతుల్తో పేంటును పైకి లాగి సర్కస్ ఫీట్లతో అటూ ఇటూ గెంతుతూ నడుస్తాము. ఏ సైకిలో, స్కూటరో పోతూ నీళ్లు మీద చిందితే వాడినీ, వాడి కుటుంబాన్నీ, వాడి బండినీ, తరతరాల్నీ తిట్టిపోస్తాం. అంతే తప్ప రోడ్లిలానే ఉండాలా? ఎవరు బాధ్యులు? మనం పన్నులెందుకు చెల్లిస్తున్నామని ఆలోచించం.

ధరలు అదుపు లేకుండా పెరిగి పోతున్నా, నకిలీ మందులు రాజ్యమేలుతున్నా, పైపుల్లో నీళ్లు రాకున్నా, వీధి దీపాలు వెలగక పోయినా, ఏమైనా - భరించటమెలాగని బాధ పడటం తప్ప సమస్యను తొలగించుకొనేందుకు ప్రయత్నించం.

ఎన్నో తరాల రాచరికంలో, రెండు శతాబ్ధాల పరపాలనలో బానిస బ్రతుకు బ్రతికాం. వంగి వంగి నడిచాం. ఆలోచించేందుకు మెదడనే దొకటున్నదనే విషయమే మరిచాం. పరిణామ సిద్ధాంతాన్ని నిజం చేస్తూ ఇంకా ఆ అవశేషాల్ని మనలో మోస్తూ బానిసత్వాన్ని మరవలేక చీకట్లో కొట్టుమిట్టాడుతోన్నాం.
అవును-
మనం బానిసలం.
మన నిర్లిప్తతకూ, నిస్తబ్ధతకూ, నిర్లక్ష్యానికీ నడుమ నలిగిపోతూ, మన బలహీనతలకు మనమే బానిసలం. బానిసత్వ శృంఖలాలలో బహు నిస్సహాయులం. ముందు తరాలకు దారి చూపవలసిన మనమే విషాదాంధకారంలో మునిగిపోవటం వ్యథాభరితం. కనుక ఇకనైనా మేలుకొందాం. మాతృ గర్భంలో రూపుదిద్దుకోవటం ఆరంభించిన క్షణం నుంచి మృత్యు ఒడిలో సేదతీరి కాలి బూడిదై మన్నులో కలిసిపోయే వరకు మనమంతా వినియోగదారులమేననీ, వినియోగదారులుగా మనకు కొన్ని హక్కులున్నాయనీ గుర్తించి, హక్కుల పరిరక్షణ కోసం అడుగు ముందుకు వేయటం తక్షణ కర్తవ్యం.

# యజమానులు కాదు -

# సేవకులు

కన్స్యూమర్ పబ్లికేషన్ సొసైటీ

# Thank You for previewing this eBook

You can read the full version of this eBook in different formats:

- HTML (Free /Available to everyone)
- PDF / TXT (Available to V.I.P. members. Free Standard members can access up to 5 PDF/TXT eBooks per month each month)
- Epub & Mobipocket (Exclusive to V.I.P. members)

To download this full book, simply select the format you desire below

Free-Ebooks.net